# కంటికి కనిపించే కాంతికిరణంలో?

ఈ భూమిపైపడు సూర్యకాంతి మాత్రం మనిషి కంటికి కనిపించును. ఈ సూర్యకాంతిని సూర్యకిరణం అని అంటాము. కాంతి కిరణం శబ్ద- కిరణం - నిశ్శబ్ద కిరణం అని మూడు రకములుగా కిరణాన్ని విభజించడమైనది. ఈ పై మూడు రకముల కిరణాలలో నవగ్రహాల నుండి ప్రతి సూక్ష్మక్షణంలో విడుదల అగుచున్న గ్రహకిరణశక్తి యిమిడి ఉండును. అనగా ఒక కిరణాన్ని విభజిస్తే నవగ్రహకాంతులు లేదా నవగ్రహ కిరణ శక్తులు ఉండును. ఇవి మనిషి యొక్క జన్మ ఘడియల గ్రహ స్థితులను ఆధారం చేసుకొని ఆయా మనుష్యులను చేరును. ఈ గ్రహ కిరణశక్తుల ప్రభావం వలననే మనిషి మనసు - ఆలోచన ప్రేరేపించబడును. తద్వారా సుఖ దుఃఖాలు, లాభ-నష్టాలు ఏర్పడును.

ఈ నవగ్రహ కాంతికిరణాలలో గురు గ్రహం, శుక్రగ్రహం, బుధగ్రహము, చంద్ర గ్రహ శక్తులు అత్యంత అధికంగా ఉండిన యెడల దీనిలో కాస్మిక్ శక్తి అధికంగా ఉంటుందని అర్ధం. ఈ విధమైన కాస్మిక్‌శక్తిని ఏ వ్యక్తి అయితే అధికంగా పొందునో అట్టి వ్యక్తి జీవితంలో విజయమును,
ఉన్నత స్థితిని తప్పక పొందును.

మనిషి దేహంలోని 'ఆత్మ' కూడా కాంతి కిరణాల సముదాయము. ఈ విధమైన కాస్మిక్ కిరణాలనే దైవశక్తి కిరణాలు అందురు. గత జన్మలలో పుణ్యకర్మలను అధికంగా ఆచరించినవారికి ఈ జన్మలో ఈ కాస్మిక్ కిరణ శక్తి అధికంగా వచ్చును.

మనిషి ఆచరించే 'ధర్మం' ఆధారంగా ఈ కాస్మిక్ కిరణశక్తి ఏర్పడటం, ఏర్పడకపోవటం జరుగును. అందుచేతనే ధర్మాన్ని ఆచరించండి, ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని ధర్మశాస్త్ర సూచన.

**- పి. గిరిరాజు సిద్ధాంతి**

Click here to get your free novaPDF Lite registration key